అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 04 జూన్ 2024 పేజీలు : 04

మంత్రి పదవులు ఎవరికి వస్తాయో..

- వైసీపీ, టిడిపిలో మంత్రి పదవుల కోసం ఆశలు
- పలు నియోజకవర్గాల్లో పోటాపోటీగా ఎన్నికలు
- అనంతపురం జిల్లా నుంచి ఒకరికి.. సత్యసాయి జిల్లా నుంచి ఒకరికి మంత్రి వర్గంలో స్థానం
- అధికారంలోకి వచ్చేది టిడిపి కూటమా.. వైసీపీనా..?
- అందరి కళ్లూ ఓట్ల లెక్కింపుపైనే..!

అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 శాసనసభ స్థానాలకు అనంతపురం, హిందూపురం లోక్ సభ స్థానాలకు ఓట్ల లెక్కింపు మంగళవారం జరగనుంది. అనంతపురం లోక్ సభ స్థానానికి వైసీపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర్‌నారాయణ, టిడిపి అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణల మధ్య నువ్వా నేనా అన్న రీతిలో పోటీ జరిగింది. హిందూపురం లోక్ సభ స్థానానికి టిడిపి అభ్యర్థి బికె.పార్థసారధి, వైసీపీ అభ్యర్థి శాంతమ్మ మధ్య గట్టి పోటీ నెలకొంది. అనంతపురం లోక్ సభలో వైసీపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర్‌నారయాణకు, హిందూపురం లోక్ సభలో టిడిపి అభ్యర్థి బికె.పార్థసారధికి ఎక్కువ ఛాన్స్‌లు ఉన్నాయని, ప్రచారం జరుగుతోంది. ఓట్ల లెక్కింపులో వారి భవితవ్యం తేలనుంది. శాసన సభ నియోజకవర్గాల విషయానికి వస్తే మెజార్టీ నియోజకవర్గాల్లో పోటాపోటీగా పోలింగ్ జరిగింది. పోలింగ్ పర్సెంటేజ్‌కూడా ఎక్కువగా జరిగింది. ఆయా నియోజకవర్గాల్లో ఎవరు గెలుస్తారన్నది స్పష్టంగా చెప్పలేని పరిస్థితి ఉంది. తాడిపత్రి స్థానంలో వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి, టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డిలు నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడ్డారు. గత ఎన్నికల్లో కూడా వీరిద్దరే పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో మళ్లీ గెలిచి తన పట్టు సాధించుకోవాలని రాష్ట్రంలోనే రికార్డు సృష్టించాలని కేతిరెడ్డి పెద్దారెడ్డి గంపెడు ఆశలతో ఉన్నారు. తాడిపత్రి స్థానం మొదటి నుంచి జెసి సోదరులకు మంచి గుర్తింపు ఇచ్చిందని ఈ ఎన్నికల్లో గెలిచి జెసి కుటుంబానికి పూర్వ వైభవం తీసుకురావాలని జెసి అస్మిత్‌రెడ్డి ఆశతో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో తాడిపత్రి స్థానం ఓట్ల లెక్కింపుకు ఉత్కంఠత నెలకొంది. శింగనమల స్థానంలో వైసీపీ అభ్యర్థి వీరాంజినేయులు, టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీల మధ్య గట్టి పోటీ జరిగింది. గత ఎన్నికల్లో బండారు శ్రావణి పోటీ చేసి ఓడిపోయిన విషయం తెలిసిందే. గుంతకల్లు స్థానంలో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ మ ధ్య గట్టిపోటీ జరిగింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్లు మంత్రిగా ఉండి చివరి నిమిషంలో టిడిపిలో చేరి గుంతకల్లు అభ్యర్థిగా గుమ్మనూరు జయరాం బరిలో దిగి తన అదృష్ట్యాన్ని పరీక్షించుకుం టున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి రెండోసారి గెలిచి తన సత్తా చాటాలనుకుంటున్నారు. ఉరవకొండ శాసనసభ స్థానంలో వైసీపీ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డి, టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ మధ్య నువ్వా నేనా అన్న రీతిలో పోటీ జరిగింది. ఎన్నికల్లో గెలిచి మంత్రి పదవి కొట్టాలని ఇటు పయ్యావుల కేశవ్, అటు విశ్వేశ్వర్‌రెడ్డి ఆశలు పెట్టుకున్నారు. కళ్యాణదుర్గం స్థానంలో వైసీపీ అభ్యర్థి తలారి రంగయ్య, టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు మధ్య గట్టి పోటీ జరిగింది. తలారి రంగయ్య ఎంపిగా పనిచేసి ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగారు. ప్రముఖ పారిశ్రామిక వేత్తగా గుర్తింపు ఉన్న అమిలినేనిసురేంద్రబాబు టిడిపి అభ్యర్థిగా బరిలో దిగారు. ఇక్కడ ఎన్నికల ఫలితాల్లో తమ అదృ ష్ట్యాన్ని పరీక్షించుకోనున్నారు. రాయదుర్గం శాసనసభ స్థానంలో వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు మధ్య గట్టి పోటీ నెలకొంది. ఈ ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే మంత్రి పదవి చేజిక్కించుకోవాలని కాలవ శ్రీనివాసులు ఉన్నారు. వీరిద్దరిలో ఎవరు గెలుస్తారన్నది వేచిచూడాల్సిందే. రాప్తాడు శాసనసభ స్థానంలో వైసీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, టిడిపి అభ్యర్థి మాజీ మంత్రి పరిటాల సునీత మధ్య నువ్వా నేనా అన్న రీతిలో పోటీ జరిగింది. ఇద్దరిలో ఎవరు గెలుస్తారన్నది వారి అనుచరులు, మద్దతు దారుల్లో టెన్షన్ నెలకొంది. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ తరపున ఈ నియోజకవర్గం అభ్యర్థికి మంత్రి వర్గంలో చోటు ఉండే అవకాశం ఉంది. రాష్ట్రంలోనే రాప్తాడు శాసనసభ స్తానానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఎన్నికల్లో అక్కడెవరు గెలుస్తారన్నది రాష్ట్రంలోనే ఆసక్తిగా చర్చ సాగుతోంది. పార్టీ అధికారంలోకి వచ్చి ఆ పార్టీ అభ్యర్థి ఓడిపోతే చెప్పలేం. అనంతపురం అర్బన్ స్థానంలో వైసీపీ సీనియర్ నేత, సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, టిడిపి అభ్యర్థి, పారిశ్రామిక వేత్త దగ్గుపాటి ప్రసాద్ మధ్య గట్టిపోటీ నెలకొంది. జిల్లా కేంద్రమైన అనంతపురంలో ఉద్యోగులు, వ్యాపారస్తులు, వివిధ సామాజిక వర్గాల ఓటర్లు ఉండటంతో గెలుపోటములపై ఆసక్తి నెలకొంది. అనంతపురం అర్బన్‌స్థానం నుంచివైసీపీ అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి గెలిచి వైసీపీ ప్రభుత్వంలో మంత్రి వర్గంలో చోటు దక్కించుకోవాలని ఆయన మద్దతు దారులు ఆశిస్తున్నారు. ఇక్కడ ఏం జరుగుతుందో చూడాలి. హిందూపురం శాసనసభ స్థానంలో వైసీపీ అభ్యర్థి దీపిక, టిడిపి అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మధ్య పోటీ జరిగింది. ఈ స్థానంలో నందమూరి బాలకృష్ణ గెలిచే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని, ధీమాలు వ్యక్తం అవుతున్నప్పటికీ, వైసీపీ అభ్యర్థి దీపిక కూడా గట్టి పోటీ ఇచ్చిందని వైసీపీ వర్గాలు చెబుతున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే నందమూరి బాలకృష్ణ కూడా మంత్రి వర్గంలో చోటు కల్పించే అవకాశం లేకపోలేదు. టిడిపి కూటమి అధికారంలోకి వస్తే జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు మంత్రి వర్గంలో కీలక పదవి ఇస్తారు. ఇటు పవన్ కళ్యాణ్, అటు బాలకృష్ణ సినిమా రంగంలో ఉన్నందున బాలకృష్ణ కూడా మంత్రి వర్గంలో చోటు కల్పించ వచ్చని అభిప్రాయం ఉంది. పెనుకొండ శాసనసభ స్థానం నుంచి మంత్రి ఉషాశ్రీ చరణ్, టిడిపి అభ్యర్థి సవిత నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడ్డారు. ఎన్నికల్లో గెలిచి మంత్రి పదవి చేజిక్కించుకోవాలని ఇద్దరు ఉన్నారు. వీరిలో ఎవరు గెలుస్తారో చూడాలి. మధకశిర శాసనసభ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా ఈరలక్కప్ప, టిడిపి అభ్యర్థిగా ఎంఎస్.రాజు, కాంగ్రెస్ అభ్యర్థిగా సుధాకర్ నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడ్డారు. ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొంది. కదిరి శాసనసభ స్థానంలో వైసీపీ అభ్యర్థిగా మగ్బుల్, టిడిపి అభ్యర్థిగా కందికుంట వెంకట ప్రసాద్ నువ్వా నేనా అన్నరీతిలో పోటీ జరిగింది. ఈ ఎన్నికల్లో గెలిచి సీనియర్ టీడీపీ నేతగా బిసి కోటాలో మంత్రి పదవి చేజిక్కించుకోవాలని కందికుంట వెంకట ప్రసాద్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో గెలిచిన తర్వాత వైసీపీ అధికారంలోకి వస్తే మైనార్టీ కోటా కింద మంత్రి పదవి చేజిక్కించుకోవాలని మగ్బుల్ ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ధర్మవరం శాసనసభ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే వెంకట రామిరెడ్డి, బిజెపి అభ్యర్థిగా సత్యకుమార్ మధ్ య గట్టి పోటీ జరిగింది. ఈ ఎన్నికల్లో తాను గెలిస్తే.. రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వస్తే మ ంత్రిపదవి చేజిక్కించుకోవాలని సత్యకుమార్ ఆశిస్తున్నట్లు ఆయన మద్దతు దారులు చెబుతున్నారు. మంత్రిపదవుల కోసం ఇంకా కొందరు అభ్యర్థుల్లో ఆశలు ఉన్నప్పటికీ తాము గెలుస్తామో లేదో అన్న ఆందోళన, గెలిచినా తమ పార్టీ అధికారంలోకి వస్తుందో లేదో అని టెన్షన్ పలు అభ్యర్థుల్లో వెంటాడుతోంది. మంగళవారం ఓట్ల లెక్కింపు పూర్తి అయితే ఆ పార్టీ తరుపున మంత్రి వర్గంలో చోటు కోసం ఎవరెవరు ప్రయత్నాలు చేస్తారో వేచిచూడాలి. ఈ నేపథ్యంలో ఓట్ల లెక్కింపుపై ఇటు వైసీపీకేడర్‌లోనూ, అటు టీడీపీ కేడర్‌లోను ఉత్కంఠత నెలకొంది.

❖ నేతలు.. అభిమానుల్లో నరాలు తెగే ఉత్కంఠ
❖ రాష్ట్రంలో అధికారంలోకి ఎవరన్నదే చర్చ
❖ వైసీపీ, టీడీపీ కూటమిల్లో ఎవరి ధీమాలు వారివే..!
❖ 11 గంటలకే ఎన్నికల ట్రెండ్.. ❖ మధ్యాహ్నం లోపు స్పష్టత
❖ అధికారిక ఫలితాలు రాత్రికే.. ❖ అనంతపురం జిల్లాలో మొదటి ఫలితం ఉరవకొండే..

అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో

ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడనున్నాయి. ఉదయం 11 గంటల ప్రాంతంలో ఎన్నికల ట్రెండ్ తెలిసే అవకాశం ఉంది. మధ్యాహ్నం సమయానికి రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందన్న దానిపై ట్రెండ్ తెలిసే అవకాశం ఉంది. గెలుపు ఓటములపై అభ్యర్థుల్లో ఎవరి ధీమా వారికి ఉన్నాయి. ఇటు వైసీపీ, అటు టిడిపికూటమి నేతలు రాష్ట్రంలో తామే అధికారంలోకి వస్తామని ధీమాతో ఉన్నారు. అందుకు లెక్కలు చెబుతున్నారు. వైసీపీ వారు రాష్ట్రంలో 110-120 స్థానాలకుపైగా వస్తాయని లెక్కలు చెబుతున్నారు. టిడిపి-జనసేన-బిజెపి కూటమి నేతలు కూడదా తమకు 130 స్థానాలకుపైగా వస్తాయని ధీమాతో లెక్కలు చెబుతున్నారు. ఇటీవల వెలువడిన ఎగ్జిట్ పోల్స్ కూడా ఏ పార్టీ అధికారంలోకి వస్తుందన్నది ఏక పక్షంగా చెప్పలేదు. ఒక్కొ ఏజెన్సీ ఒక్కొ విధంగా ఎగ్జిట్ పోల్స్ ప్రకటించడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయన్నది అభ్యర్థులు, రాజకీయ నాయకులు అభిమానుల్లో టెన్షన్.. టెన్షన్ నెలకొంది. ఆ టెన్షన్ ఊరికే కాదు..నరాలు తెగే టెన్షన్‌లాగా వారిలో ఉత్కంఠత నెలకొంది. మెజార్టీ అభ్యర్థులు తమ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న లోలోపల ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఇరు పార్టీల నేతలు ఎన్నికల ఏజెంట్లకు ప్రత్యేక సూచనలు ఇస్తూ ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యే వరకు డేగ కన్నుల్లాగా నిఘా వేయాలని సూచనలు ఇస్తున్నారు. అనంతపురం జిల్లాలోని ఎనిమిది శాసనసభ నియోజకవర్గాలకు ఓట్ల లెక్కింపు అనంతపురంశివారులోని జెఎన్‌టియు కళాశాలలో ఏర్పాటు చేశారు. జెఎన్‌టియుఏ కళాశాలలో అనంతపురం, రాప్తాడు, రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, శింగనమల, తాడిపత్రి శాసనసభ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుతోపాటు లోక్ సభ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కూడా జరుగుతుంది. అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్పీ గౌతమిశాలి నేతృత్వంలో ఓట్ల లెక్కింపుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా ఓట్ల లెక్కింపు జరగాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుకు ఎన్నికల ఫరిశీలకులు కూడా ఉండి ప్రత్యేక నిఘా వేశారు. శ్రీ సత్యసాయి జిల్లాకు సంబంధించి ఓట్ల లెక్కింపు హిందూపురం ప్రాంతంలోని బిట్ కళాశాలలో, లేపాక్షి గురుకుల పాఠశాలలో ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం చేశారు. బిట్ కళాశాలలో కదిరి, హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాలకు సంబంధించి ఓట్లను లెక్కిస్తారు. అసెంబ్లీ నియోజకవర్గాలతో

మిగతా 3లో...

కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసేలా
బందోబస్తు పక్కాగా చేపట్టండి

- ఎక్కడా చిన్న అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా గట్టి చర్యలు తీసుకోండి
- కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తుకు దిశా నిర్దేశం - జిల్లా ఎస్పీ గౌతమిశాలి

బందోబస్తును పర్యవేక్షిస్తున్న ఎస్పీ గౌతమి శాలి

అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి

కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసేలా బందోబస్తు పక్కాగా చేపట్టాలని జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశించారు. ఎక్కడా చిన్న అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా గట్టి చర్యలుతీసుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలనుకున్నా ఎవర్నీ ఉపేక్షించవద్దన్నారు. కౌంటింగ్ బందోబస్తు విధుల్లో పాల్గొంటున్న పోలీసు అధికారులతో ఎస్పీ సోమవారం స్థానిక జెఎన్‌టియులో ప్రత్యేక సమావేశమయ్యారు. బందోబస్తు విధుల్లో ఏమి చేయాలో ఏమి చేయకూడదో దిశ నిర్దేశం చేశారు. కౌంటింగ్ రోజున విధులు చేపట్టే టూవీలర్ మొబైల్ పార్టీలు, స్ట్రాంగ్ రూంల వద్ద బందోబస్తు, జెఎన్‌టియు చుట్టూ పహరా కాస్తున్న పెట్రోలింగ్ పార్టీలు, బైలేస్ పికెట్లు, జెఎన్‌టియు వైపు అనుమతి లేని వారు రాకుండా ఆపేందుకు ఏర్పాటుచేసిన చెక్‌పోస్టులు, జెఎన్‌టియులోకి వచ్చి వెళ్లే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద తనిఖీ నిర్వహించే సిబ్బంది, ఏమి చేయాలో వారి విధులను తెలియజేశారు. ఎవరికీ అప్పగించిన విధులను వారు పక్కాగా నిర్వర్తించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, పరిసరాల్లో రిటర్నింగ్ అధికారుల అనుమతి పత్రం లేనిదే ఎవర్నీ అనుమతించ వద్దన్నారు. కౌంటింగ్ ఏ జెంట్లు, అభ్యర్థులు, చీఫ్ ఏజెంట్లు, ఆర్‌ఓ, ఏఆర్‌ఓ, ఇతర అధికారులు, మ ఈడియా ప్రతినిధులు నిర్దేశిత మార్గాల ద్వారానే కౌంటింగ్ కేంద్రాల్లోకి వెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి బాల్ పెన్/పెన్సిల్, ప్లెయిన్ పేపర్ మినహా ఏమి అనుమతించకుండా కౌంటింగ్ కేంద్రంలోకి పంపాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్, 30 పోలీసు యాక్టు అమలులో ఉంటాయన్నారు.

కౌంటింగ్ రోజున చేపట్టే అన్ని రకాల బందోబస్తు సిబ్బంది విధులపై లీహార్సల్స్ :

కౌంటింగ్‌రోజున పోలీసులు బందోబస్తు ఎలా నిర్వహిస్తారో తెలుసుకుని ఇంకా లోటుపాట్లు ఏవైనా ఉ ంటే సర్దుబాటు చేసుకోవడానికి సోమవారం రీహార్సల్స్ నిర్వహించారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ ప్రణాళికలతో కూడిన పోలీసు బందోబస్తు స్కీం సిద్ధం చేసి ఆ ప్రకారంగా సిబ్బందిని విధుల్లో ఉంచారు. అన్ని విభాగాల్లో ఉన్న బందోబస్తు సిబ్బంది మంచి పర్ఫార్మెన్స్ చేశారు. ఇదే కచ్చితత్వం, సమిష్టిదా శ్రమించడం కౌంటింగ్ రోజు కనపరచాలని ఎస్పీ సూచించారు.

ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం
కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

-ఎన్నికల కౌంటింగ్ పరిశీలకులు మనీష్‌సింగ్, సి.అజయ్‌నాథ్ ఝు, అజయ్‌కుమార్
-కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం
-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎన్నికల కౌంటింగ్ పరిశీలకులు

అనంతపురం కలెక్టరేట్, జూన్ 3 ప్రభాతవార్త

ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల కౌంటింగ్ పరిశీలకులు మనీష్‌సింగ్, సి.అజయ్‌నాథ్ ఝు, అజయ్‌కుమార్ ఆదేశించారు.

సోమవారం అనంతపురం నగరంలోని జెఎన్‌టియులో సాధారణ ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్పి గౌతమిశాలితో కలిసి అనంతపురంనఅర్బన్, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ పరిశీలకులు మనీష్‌సింగ్, ఉరవకొండ కళ్యాణదుర్గం, శింగనమల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ పరిశీలకులు జి.అజయ్‌నాథ్ ఝు, రాయదుర్గం, తాడిపత్రి, గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ పరిశీలకులు అజయ్‌కుమార్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎన్నికల కౌంటింగ్ పరిశీలకులు మనీష్‌సింగ్, సి.అజయ్‌నాథ్ ఝు, అజయ్‌కుమార్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియలో ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు వుండాలని ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎవరి ప్రభావం వుండరాదని, నిక్కచ్చిగా వ్యవహరించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, ఈవిఎం కౌంటింగ్‌ను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కౌంటింగ్ కేంద్రాలను, ఏర్పాట్లను పరిశీలించి సలహాలు, సూచనలు అందచేశారు.

మిగతా 3లో...

కౌంటింగ్ ప్రక్రియకు విఘాతం కలిగిస్తే
కఠినచర్యలు తప్పవు

-ఏజెంట్లు నిబంధనల మేరకే ఉండాలి
- 101 గ్రామాలు సమస్యాత్మకం
- జిల్లాకలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవరెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా, జూన్ 03, ప్రభాతవార్త ప్రతినిధి:

2024 సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌ప్రక్రియ మంగళవారం మొదలు కానుండడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. కౌంటింగ్ ముఖ్యంగా కౌంటింగ్ ప్రక్రియ నేపథ్యంలో ప్రధాన పార్టీల నుండి ఎటువంటి అల్లర్లు చెలరేగకుండా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి అధికార యంత్రాంగాన్ని, అటు రాజకీయా పార్టీల నాయకులను సమన్వయం చేసుకుంటూ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలు మాట్లాడుతూ, కౌటింగ్‌ప్రక్రియకు ఎవరైనా విఘాతం కలిగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా కేరళ రాష్ట్రం నుండి ఆర్మూడ్ పోలీస్ ఆధ్వర్యంలో స్ట్రాంగ్‌రూం భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కొరకు మూడు టేబుల్స్‌ను అదనంగా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. కౌటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామని, కేంద్ర బలగాలతో పాటు ఆర్మూడ్ రిజర్వు పోలీస్ సివిల్ పోలీసులు భద్రతను పర్యవేక్షిస్తారన్నారు. కేంద్రం నుండి గ్రేహౌండ్స్, ఎస్‌జిఆర్‌ఎఫ్ బలగాలు వచ్చాయని, కౌటింగ్ కేంద్రాల పరిసరాల్లో సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉంటుందన్నారు. కౌటింగ్ కేంద్రాల వద్ద అనవసరమైన వ్యక్తులు కనిపిస్తే పోలీస్ స్టేషన్‌కు తరలిస్తామని, రాజకీయ పార్టీలకు

మిగతా 3లో...

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

లేపాక్షి ఆలయ శిల్పకళ అద్భుతం

- గోవా రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి విశ్వజిత్‌రాణే

లేపాక్షి, జూన్ 3 ప్రభాతవార్త

లేపాక్షి ఆలయ శిల్పకళ అద్భుతమని గోవా రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి విశ్వజిత్‌రాణే పేర్కొన్నారు. సోమవారం ఆయన లేపాక్షి దుర్గ, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని చవితి వినాయకుడు, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అర్ధాంతరంగా ఆగిపోయిన కళ్యాణమండపం, సీతమ్మపాదం, అంతరిక్షస్తంభం, దేవాలయంలోని చిత్రాలు, శిల్పాలు తదితర వాటి చరిత్రను ఆలయ అర్చకులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం దేవాలయంలోని దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అతిథి మర్యాదలతో ఆలయ ఇఒ నరసింహమూర్తి ఆయనను ఘనంగా సత్కరించారు.

మంత్రిని సత్కరిస్తున్న దృశ్యం

అప్రమత్తంగా విధులు నిర్వహించండి

- పోలీసులకు జిల్లా ఎస్‌పి దిశానిర్దేశం

హిందూపురం టౌన్, జూన్ 3 ప్రభాతవార్త

అధికారులకు సూచనలు ఇస్తున్న ఎస్ఐ

ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సత్యసాయి జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి పోలీసులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం హిందూపురం సమీపంలోని బిట్ కళాశాల కౌంటింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ కౌంటింగ్ సెంటర్లలోకి ప్రవేశించే ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతి పాసులు వుంటేనే లోపలికి పంపాలని మొబైల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని అభ్యర్థులకు కేటాయించిన ప్రదేశాల్లో వాహన పార్కింగ్ క్రమ పద్ధతిలో చేయాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీగా బందోబస్తు చర్యలు చేపట్టాలని 144 సెక్షన్ అమలులో వున్నందున నలుగురు కంటే ఎక్కువ మంది వుండకూడదని కౌంటింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడానికి అనుమతులు లేవని కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా పోలీసులకు సహకరించాలని ఎస్‌పి కోరారు. ఎస్‌పి వెంట డిఎస్‌పి కన్జక్షన్, సిఐలు, సిబ్బంది వున్నారు.

అక్రమంగా నిల్వ ఉంచిన రూ.89,650 విలువగల టపాసులు స్వాధీనం

చిలమత్తూరు, జూన్ 3 ప్రభాతవార్త

స్వాధీనం చేసుకున్న టపాసులు చూపుతున్న ఎస్ఐ

మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ సమీపంలో వున్న హరినాథ్‌రెడ్డి అనే వ్యక్తి కిరాణ షాపులో అక్రమంగా నిల్వ వుంచిన టపాసులను సోమవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అక్రమంగా టపాసులు నిల్వ వుంచారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి 89,650 రూపాయల విలువగల టపాసులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా టపాసులు నిల్వ వుంచడంపై హరినాథ్‌రెడ్డిపై మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద ఎక్స్‌ప్లోసీవ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో స్థానిక పోలీసు సిబ్బంది, ఎంసిసి టీం పాల్గొన్నారు.

నీటికుంటలో పడి వ్యక్తి మృతి

లేపాక్షి, జూన్ 3 ప్రభాతవార్త

మృతి చెందిన రవికుమార్

మండల కేంద్రమైన లేపాక్షి పెద్దచెరువులో చేపలు పట్టడానికి వెళ్లిన ఓ వ్యక్తి మద్యం మత్తులో నీటికుంటలో పడి మృతి చెందినట్లు ఎఎస్ఐ సర్పుద్దీన్ తెలిపారు. ఎఎస్ఐ తెలిపిన వివరాల మేరకు లేపాక్షి గ్రామానికి చెందిన ఆరవ రవికుమార్ (37) చేపలు పట్టేందుకు వెళ్లి మద్యం మత్తులో చేపలు పట్టడానికి నీటికుంటలో దిగి మునిగిపోయాడు. మద్యం మత్తులో వుండడంతో ఊపిరాడక మృతి చెందినట్లు ఎఎస్ఐ తెలిపారు. మృతుని భార్య కొంతకాలం క్రితం భర్తతో వచ్చిన తగాదాల కారణంగా పుట్టింటికి వెళ్లిపోయింది. నీటికుంటలో నుండి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ దుస్థితి మార్చండి సార్

నీరు నిల్వతో అశుభ్రంగా ఉన్న ప్రాంతం

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 3 ప్రభాతవార్త

పట్టణంలోని బుట్నా కాంప్లెక్స్ ఎదురుగా ప్రధాన రహదారిపై నీటి నిల్వ ఉండటంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ఎపిజిబి బ్యాంక్, మీసేవా, ఇతర వ్యాపార సముదాయాలు ఈ కాంప్లెక్స్‌లోనే ఉన్నాయి. లోపలికి వెళ్లాలంటే మురుగు నీటి దాటుకుని వెళ్లాల్సి ఉంటుంది. మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని నీటి నిల్వ లేకుండా చూడాలని కోరుతున్నారు.

విద్యార్థినికి అండగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్

- రూ.20వేలు ఆర్థిక సాయం

శెట్టూరు, జూన్ 3 ప్రభాతవార్త

ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్

తీవ్ర విషజ్వరంతో బాధపడుతున్న విద్యార్థినికి అండగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ నిలిచారు. కళ్యాణదుర్గం మండలం మల్లిప్లి గ్రామానికి చెందిన ఎం.దేవిప్రియ డి/ఆఫ్ ఎం.గురు స్వామి 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని విష జ్వరముతో బాధపడుతూ (విషజ్వరం బ్రెయిన్‌కు వచ్చి) బెంగుళూరులోని సైయిన్‌జోన్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితలో కొట్టుమిట్టాడుతోంది. తల్లిదండ్రులు కూలీకి వెళితే తప్ప పూట గడవని స్థితిలో ఉన్నారు. విషయం తెలుసకున్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 20వేలు నగదు అందించారు. ఇందులో ట్రస్ట్ చైర్మన్‌ను సురేష్, ట్రెజరర్ అబ్దుల్ వాహబ్, సభ్యులు సాయినాథ్, తిప్పేస్వామి ఉపాధ్యాయులు మల్లికార్జున, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

శాంతి భద్రతల దృష్ట్యా ప్రత్యేక దృష్టి

- పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం వెల్లడి

ధర్మవరం రూరల్, జూన్ 3 ప్రభాతవార్త

పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం

సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పట్టణంలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పట్టణ సిఐ సుబ్రహ్మణ్యంతెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా పలు విషయాలను జాగ్రత్తలను ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలతోపాటు కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కూడా పెట్టడం జరిగిందన్నారు. సత్ప్రవర్తనతో జీవించాలని, ప్రశాంతంగా మెలగాలని సూచిస్తూ రౌడీ షీటర్లకు, ట్రబుల్ మాంగర్స్, హిస్టరీ షీటర్లకు కౌంటింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా సబ్ డివిజన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు కానీ కాలనీలలో అల్లర్లు ఘర్షణలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ప్రాథమిక దశలోనే తుంచి వేయడానికి డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. పట్టణంలో 144 సెక్షన్, 30 పోలీస్‌యాక్టు అమలులో ఉందని, కావున ప్రజలు ఎవరూ కూడా గుంపులు గుంపులుగా ఉండి ప్రజా శాంతికి భంగం కలిగించరాదని తెలిపారు. కౌంటింగ్ వేల అపరిచితులు, అనుమానితులు లాడ్జీలో బస చేయకుండా ఉండాలని, పందాలు కాయకుండా లాడ్జీలో తనిఖీలు కూడా ముమ్మరం చేశామని, మద్యం సేవించి గొడవలకు కారణమయ్యే అవకాశం ఉన్న హోటల్ కూడా క్షుణ్ణంగా చెకింగ్‌లు చేయడం జరిగిందన్నారు. పై వాటిని అతిక్రమించి పోలీసు వారు తీసుకునే చట్టపరమైన చర్యలకు మీరే తగు చర్యలు అగుదురని తెలియజేశారు.

చెరువులోకి దూకి వృద్ధురాలు ఆత్మహత్యయత్నం

- వృద్ధురాలి ప్రాణాలను కాపాడిన పశువుల కాపరి,పోలీసులు

కంబదూరు, జూన్ 3 ప్రభాతవార్త

వృద్ధురాలిని కాపాడిన దృశ్యాలు

కన్నకొడుకు ఇంట్లో నుంచి వెళ్లిపొమ్మని చెప్పడంతో మనస్థాపానికి గురైన ఓ వృద్ధురాలు చెరువులో ధూకి ఆత్మహత్యయత్నం చేసిన ఘటన కంబదూరు మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. చెరువులో దూకిన వృద్ధురాలు నీట మునుగుతుండగా అక్కడే ఉన్న పశువుల కాపరి ఆమెను గమనించి గట్టిగా కేకలు వేయడంతో పాటు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు హెడ్ కానిస్టేబుల్ జాఫర్, రమేష్ పశువుల కాపరితో కలసి చెరువులో దూకిన వృద్ధురాలును కాపాడారు. ఈ ఘటనకు సంబంధించి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన వృద్ధురాలు వీడియాతో మాట్లాడుతూ.. కొడుకు, కోడలు తమ బాగోగులు గూర్చి ఏ మాత్రం పట్టించుకోక పోగా, తినడానికి కాస్త అన్నం మెతుకులు కూడా పెట్టం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కంబదూరు మండల కేంద్రానికి చెందిన బొమ్మలాట సుశీలమ్మ అని వృద్ధురాలు ఇంట్లో కుటుంబ సభ్యులు తమను సరిగా పట్టించుకోవడం లేదని కారణంతో ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలియజేశారు. అనంతరం పోలీసులు వృద్ధురాలి కుటుంబ సభ్యులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఆమెకు న్యాయం జరిగే విధంగా కౌన్సిలింగ్ ఇచ్చినట్లు మీడియాకు వెల్లడించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వృద్ధురాలి ప్రాణాలనుకాపాడిన పశువుల కాపరిని, పోలీసులను పలువురు అభినందించారు.

6, 7 తేదీల్లో ఆర్టీసీ బస్సు పాసుల జారీ ఉండదు

-ఉరవకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ బాలాజీదయాల్

ఉరవకొండ, జూన్ 3 ప్రభాతవార్త

ఈనెల 6,7తేదీల్లో రెండు రోజులపాటు ఆర్టీసీకు సంబంధించి అన్నిరకాల బస్సు పాసుల జారీ నిలిపివేయడం జరుగుతుందని ఆర్టీసీ ఉరవకొండ డిపో మేనేజర్ బాలాజీ దయాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ కేంద్ర కార్యాలయంవారు నూతన బస్‌పాసు విధానాన్ని తీసుకొస్తున్న క్రమంలో బస్ పాసుల జారీ నిలిపివేస్తున్నామని ఈ అంతరాయాన్ని గమనించి బస్సు పాసు వినియోగదారులు సహకరించాలని డీయం కోరారు.

మలేరియా రాకుండా ముందస్తుగా అవగాహన సదస్సులు

- పాలథిన్‌ను పిచికారి చేసిన వైద్య సిబ్బంది

అగళి, జూన్ 3 ప్రభాతవార్త

మలేరియాపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

మలేరియా వ్యాధి ప్రబలుతున్నందున ముందస్తుగా అవగాహన సదస్సును వడ్రహట్టి గ్రామంలో నిర్వహించారు. మలేరియా యూనిట్ అధికారి షమీవుల్లా, డాక్టర్లు శివానంద, గాయత్రి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, ఈ అవగాహన కార్యక్రమంలోపాల్గొని ప్రజలకు మలేరియా రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యల గురించి వివరించారు. గత ఏడాది వడ్రహట్టి గ్రామంలో ఆ గ్రామాన్ని మలేరియా అతలా కుతలం చేసింది. అందుకే ఆ గ్రామాన్ని ఎంచుకుని వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన చర్యలను గురించి తెలియజేశారు. పాలథిన్ 25 శాతం మందును పిచికారి చేయాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి ఇంటిలోని గదులకు స్ప్రేయింగ్ చేశారు. అదే విధంగా ఈ మందును ఆగస్టు, అక్టోబర్ నెలలో కూడా పిచికారి చేయడం జరుగుతుందని తెలియజేశారు. వైద్యాధికారి శివానంద మాట్లాడుతూ.. దోమల నివారణకు దోమతెరలు వాడటం, ప్రతిశుక్రవారం డ్రైడేగా నిర్వహించడం, వారానికోసారి ఇంటిలో నిల్వ నీటి పాత్రలను సిద్ధం చేసి కొత్తనీరు పట్టడంవలన దోమలలార్వాలను అరికట్టవచ్చున్నారు. తద్వారా దోమలపెరుగుదల నియంత్రణ చేయవచ్చని తెలియజేశారు. దోమల ద్వారా మలేరియా, డెంగూ, చికెన్‌గున్యా, మెదడు వాపు వ్యాధుల గురించి వివరించారు. అదే విధంగా నిల్వ ఉన్న మురికి నీటిలో అబెట్ మందును వేయడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం జూన్ నెలను మలేరియా నియంత్రణ మాసంగా ప్రకటించిన సందర్భంగా గ్రామంలో ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని డాక్టర్ గాయత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి పద్మ, సూపర్‌వైజర్ నర్సారెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్కంఠతకు నేటితో తెర..!

-నేడు తేలనున్న బరిలోని అభ్యర్థుల భవితవ్యం -మెజార్టీ అంచనాల్లో టీడీపీ, వైసీపీ నేతలు -ఓటింగ్ శాతం పెరగడం కలిస్తోందని అంచనా -ప్రభుత్వం, ఎమ్మెల్యే మెజార్టీపై బెట్టింగులు

వై.విశ్వేశ్వరరెడ్డి

పయ్యావుల కేశవ్

వై.మధుసూదన్‌రెడ్డి

ఉరవకొండ, జూన్ 3 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గత నెల 13వ తేదీ జరిగిన పోలింగ్ ముగిసిన నాటి నుండి 22 రోజులపాటు నెలకొన్న ఉత్కంఠతకు నేటితో తెరపడనుంది. నేడు జిల్లా కేంద్రం అనంతపురంలోని జేఎన్‌టీయూలో జరిగే ఓట్ల లెక్కింపులో ఉరవకొండ-149 అసెంబ్లీ స్థానం బరిలో నిలిచిన 11 మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. ప్రధానంగా సిట్టింగ్ ఎమ్మెల్యే, టీడీపీ (ఎన్డీఏ కూటమి) అభ్యర్థి పయ్యావుల కేశవ్, వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి మధ్యనే పోటీ నెలకొన్నా బరిలోని కాంగ్రెస్ (ఇండియా కూటమి) అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి కూడా తీవ్ర ప్రభావం చూపనున్నట్లు తెలుస్తోంది. బరిలో వారితోపాటు బీఎస్పీ అభ్యర్థి అంకె తిప్పేస్వామి, ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ అభ్యర్థి కురుబ చిన్నక్క, భారతీయ చైతన్య యువజన పార్టీ అభ్యర్థి బి.పవన్‌కుమార్, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి వై.రామాంజినేయులుతోపాటు స్వతంత్ర అభ్యర్థులు కె.బి.మోహన్ దాస్, వి.చంద్రశేఖర్‌రెడ్డి, కె.దామోదర్‌రెడ్డి, విశ్వేశ్వరయ్య బరిలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో హోరా హోరిగా పోటీపడిన ప్రధాన పార్టీలైన అధికార వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ప్రతిపక్ష టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్‌లు గెలుపుపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గెలుపెలాగో ఖాయం అంటున్న వారిరువురు మెజార్టీ ఎంతవస్తుందో అన్న అంచనాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. అధికారవైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ఈసారి ప్రజలు తనను ఆశీర్వదించారని గట్టి నమ్మకంతో ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా కూటమి గాలి వీచిందని తన గెలుపు నల్లేరుమీద నడకేనని టీడీపీఅభ్యర్థి పయ్యావులకేశవ్ చెబుతున్నారు. టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ 1994, 2004, 2009, 2019 ఎన్నికల్లో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది 5వ సారి విజయం సాధించి చరిత్ర సృష్టిస్తానని రాష్ట్రంలోనూ టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని గట్టినమ్మకంతోఉన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి తన గెలుపు ఖాయమని 2014లో తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలు 2024లోనూ గెలిపిస్తారని అంటున్నారు. రాష్ట్రంలోనూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే మరోమారు అధికారంలోకి రాబోతోందని గట్టి నమ్మకంతో ఉన్నారు. వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నియోజకవర్గంలో వేలాది మంది పేదలకు ఇంటిస్థలాలు పట్టాలిచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వడం, వేలకోట్ల రూపాయలతో జరిగిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు తన గెలుపునకు బాటలు వేశాయని నమ్మకంతోఉన్నారు. ఇక కాంగ్రెస్‌అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి విషయానికొస్తే కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను అతనికాలంలోనే ప్రజల్లోకి తీసుకెళ్లగలిగామని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి ఓటు శాతాన్ని సాధిస్తుందని నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య 2,24,339కు చేరుకోవడం రికార్డు స్థాయిలో 85.78శాతం ఓటింగ్ నమోదై 1,92,441 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోవడం తమ పార్టీకు కలిసొస్తుందంటే తమ పార్టీకు కలిసొస్తుందని ఆయా పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. పయ్యావుల కేశవ్, వై.విశ్వేశ్వరరెడ్డిల మధ్యే ప్రధానంగా పోటీ కొనసాగిన గత 2004 ఎన్నికల్లో 1,51,992 మంది ఓటర్లు ఉండగా 1,07,618 ఓట్లు పోలై 70.81 శాతం ఓటింగ్ నమోదైంది. 2009 ఎన్నికల్లో నియోజకవర్గంలో 1,87,323 మంది ఓటర్లు ఉండగా 1,42,941 ఓట్లు పోలై 76.31 శాతం పోలింగ్ నమోదైంది. 2014 ఎన్నికల్లో నియోజకవర్గంలో 1,93,398 ఓటర్లు ఉండగా 1,65,263 ఓట్లు పోలై 85శాతం ఓటింగ్ నమోదైంది. 2019లో ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 85.88శాతం పోలింగ్ నమోదైంది. ఆ ఎన్నికల్లో నియోజకవర్గంలో 2,15,744 మంది ఓటర్లు ఉండగా అందులో 1,85,300 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో జరిగిన ఎన్నికలతో పోల్చితే ఈ ఎన్నికల్లో భారీగా ఓటింగ్ నమోదు కావడంతో ఇరుపార్టీల్లోనూ గెలుపుపై అంచనాలు జోరందుకున్నాయి. ఓట్ల లెక్కింపు విడపనకల్లు మండలం డోనేకల్లుతో మొదలై కూడేరు మండలం కరుట్లపల్లితో ముగియనుంది. ఇదిలా ఉండగా రాష్ట్రంలో టీడీపీ, వైసీపీ అధికారం చేజిక్కించుకోవడం, అసెంబ్లీ స్థానానికి ఆయా పార్టీల అభ్యర్థుల మెజార్టీపై నియోజకవర్గ వ్యాప్తంగా బెట్టింగులు జరిగాయని తెలుస్తోంది. పార్టీలకు చెందిన కొందరు నాయకులతోపాటు బయటి వ్యక్తులు సైతం బెట్టింగ్‌ల్లో పాల్గొంటున్నట్లు తెలిసింది.

ఉరవకొండలో తెల్లవార్లూ కురిసిన వర్షం..!

-17.4 మిల్లీ మీటర్లుగా నమోదైన వర్షపాతం

ఉరవకొండ, జూన్ 3 ప్రభాతవార్త

ప్రైవేటు బస్టాండ్‌లో మధ్యలో నిలిచిన వర్షపునీటి దృశ్యం

ఉరవకొండ ప్రాంతంలో ఆదివారం రాత్రి మోదలు సోమవారం తెల్లవారుజాము వరకు చిరుజల్లులతో కూడిన వర్షం కురిసింది. రాత్రి 11 మధ్య కాలంలో మోదలైన వర్షం తెల్లవార్లూ కురవడంతో 17.4 మిల్లీ మీటర్లుగా నమోదైంది. దీంతో పట్టణంలోని ప్రైవేటు బస్టాండులోని లోతట్టు ప్రదేశంలో వర్షపునీరు నిలిచిపోవడంతో అటు వాహనదారులు, ఇటు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షాలు కురుస్తుండటంతో ఎండ తీవ్రత కాస్త తగ్గినా ఉక్కపోత మాత్రం తగ్గకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శనివారం రాత్రి కురిసిన నియోజకవర్గంలోని బెలుగుప్ప మండలంలో అత్యధికంగా 84.2 మిల్లీ మీటర్లు, కూడేరులో 46.2 మిల్లీ మీటర్లు, వజ్రకరూరులో 35.4 మిల్లీ మీటర్లు, విడపనకల్లులో 16.4 మిల్లీ మీటర్ల వర్షం నమోదైంది.

పండుటాకులకు తప్పని పింఛన్ కష్టాలు.!

-బ్యాంకులు, వినియోగదారుల సేవా కేంద్రాలవద్ద అవస్థలు

-ఎన్నికల కోడ్ తెచ్చిన తంటా అష్టకష్టాలపాలు చేస్తోందని ఆవేదన

ఉరవకొండ, జూన్ 3 ప్రభాతవార్త

పింఛన్‌దారులతో కిటకిటలాడుతున్న స్టేట్ బ్యాంకు ప్రధాన బ్రాంచీ

సామాజిక భద్రత పింఛన్ డబ్బుల కోసం పండుటాకులకు వరుసగా రెండో నెలా కష్టాలు తప్పలేదు. జూన్ నెలకు సంబంధించిన పింఛన్‌ను మోత్తాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయడంతో ఆ డబ్బును డ్రా చేసుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తోంది. 1వ తేదీనే లబ్దిదారుల ఖాతాల్లోకి డబ్బు జమకాగా ఆరోజు శనివారం కావడంతో బ్యాంకుల నుండి డబ్బు డ్రా చేసుకోవడానికి వీలు పడలేదు. దీంతో లబ్దిదారులందరూ సోమవారం బ్యాంకుల వద్దకు చేరుకోవడంతో బ్యాంకులు, వినియోగదారుల సేవా కేంద్రాలు పింఛన్‌దారులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు అతికష్టంమీద బ్యాంకులకు చేరుకొని ఎండ, భరించలేని ఉక్కపోత నడుమ గంటలపాటు పడిగాపులు పడి బ్యాంకులో డబ్బులను డ్రా చేసుకొని వెళ్లడం కనిపించింది. దీంతో పట్టణంలోని ఎస్‌బీఐ మెయిన్, బజార్ బ్రాంచీ బ్యాంకులు, కెనరా బ్యాంకు, ఆంధ్ర, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులు పింఛన్ లబ్దిదారులతో రద్దీగా కనిపించాయి. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ తెచ్చిన తంటా తమను రెండో నెలలో కూడా ఇబ్బందులపాలు చేస్తోందన్నారు. తాము ఎక్కడుంటే అక్కడికి వాలంటీర్లు పింఛన్ తెచ్చి ఇచ్చేవారిని కోడ్ కారణంగా ఏప్రిల్ నెలలో సచివాలయాలవద్ద పడిగాపులు పడ్డామని గత నెల, ఈనెలలో బ్యాంకుల్లో డబ్బులు డ్రా చేసుకోవడానికి అవస్థలు పడుతున్నామని వాపోయారు. ఈ ఎన్నికలు పూర్తి అవుతాయో మా కష్టాలు ఎప్పుడు తీరుతాయోనని ఆవేదన వ్యక్తం చేశారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని ప్రత్యేక పూజలు

ఉరవకొండ, జూన్ 3 ప్రభాతవార్త

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాలింగ

రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకివచ్చి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మరొకమారు ముఖ్యమంత్రి కావాలని ప్రార్థిస్తూ విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలోని భోగి లింగేశ్వరస్వామి ఆలయంలో గ్రామానికి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు పాల్తూరు మాలింగ సోమవారం ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేయించారు. ఈ సందర్భంగా మాలింగ మాట్లాడుతూ మంగళవారం ఓట్ల లెక్కింపులో రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టించాలని ప్రార్థించడం జరిగిందని అదే క్రమంలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సోదరులు వై.సాయిప్రసాద్‌రెడ్డి, వై.బాలనాగిరెడ్డితోపాటు వియ్యంకుడు అనంత వెంకటరామిరెడ్డిలు అఖండ మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

ఉరవకొండలో కిటకిటలాడిన మద్యం దుకాణాలు..!

- 3న సాయంత్రం నుంచి 4న అర్ధరాత్రి వరకు మూతపడనున్న దుకాణాలు - మూడు రోజులకు సరిపడా మద్యాన్ని కొనగోలు చేసుకున్న మద్యం ప్రియులు

ఉరవకొండ, జూన్ 3 ప్రభాతవార్త

ఉరవకొండలోని లత్తవరం రోడ్డులోగల ప్రభుత్వ మద్యం దుకాణాలు మద్యం ప్రియులతో కిటకిటలాడుతున్న దృశ్యం

ఉరవకొండలో ప్రభుత్వ మద్యందుకాణాలు, బార్‌అండ్‌రెస్టారెంట్ సోమవారం మద్యం ప్రియులతో కిటకిటలాడుతూ కనిపించాయి. 4న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగనున్న నేపథ్యంలో 3వ తేదీన సోమవారం సాయంత్రం 5గంటలనుండి 4వతేదీ అర్ధరాత్రివరకు మద్యం దుకాణాలతో పాటు బార్లు, కల్లు దుకాణాలు మూసివేయాలని ఎన్నికల కమీషన్ ఆదేశించిన మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు ఉత్తర్వులు వెలువరించిన విషయం తెలిసిందే. దీంతో ఉదయం మద్యం దుకాణం, బార్ తెరవడానికి ముందే మద్యం ప్రియులు వందలాదిగా అక్కడికి చేరుకొని మద్యం కొనగోలు చేసుకోవడానికిగాను ఎగబడటం కనిపించింది. అనేకమంది మద్యం ప్రియులు మూడు రోజులకు సరిపడా మద్యాన్ని కొని తీసుకెళ్లడం జరిగింది. వివిధ పార్టీల నాయకులు కూడా మద్యంను భారీగానే సమకూర్చుకొని ఫలితాలు వెలువడిన అనంతరం తమ అనుచరులు, కార్యకర్తలకు పంచడానికి మద్యాన్ని సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. కాగా మంగళవారం ఫలితాల రోజు మద్యం తాగి ఎవరూ రోడ్లపైకి వచ్చి అల్లర్లు, గొడవలకు దిగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు.

ఆడ అనాఫిలస్ దోమ కాటువల్ల మలేరియా జ్వరం

-అవగాహన కార్యక్రమంలో రాకెట్ల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ వెంకటేష్‌నాయక్

ఉరవకొండ, జూన్ 3 ప్రభాతవార్త

రాకెట్లలో మలేరియాపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ వెంకటేష్‌నాయక్

ఆడ అనాఫిలస్ దోమ కాటువల్ల మలేరియా జ్వరం వస్తుందని ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో మురికినీరు నిల్వ ఉండకుండా చూసుకొని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని రాకెట్ల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ వెంకటేష్‌నాయక్ అన్నారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా సోమవారం రాకెట్లలో ప్రజలకు మలేరియాపై అవ

03ATP03_03ATP03.qxd 03-06-2024 PM 10:45 Page 1

శాంతిభద్రతలపై డీఐజీ ఆరా..!

సీఐ నాగార్జునరెడ్డితో చర్చిస్తున్న డీఐజీ రాహుల్‌దేవ్ శర్మ

యాడికి (తాడిపత్రి), జూన్3, ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా నెలకొన్న శాంతి భద్రతల పరిస్థితిపై డీఐజీ రాహుల్‌దేవ్ శర్మ సోమవారం సీఐ నాగార్జునరెడ్డితో ఆరా తీశారు. ఆయన స్థానిక పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి ఎన్నికల పరిస్థితులపైనా, ఓట్ల లెక్కింపు నేపథ్యంలో చేపడుతున్న బందోబస్తు పైనా ఆయన సీఐతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా మండల పరిధిలో ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారని, సమస్యాత్మక వ్యక్తుల విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టారని, ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న సంఘటనలపైనా ఆయన సీఐతో మాట్లాడారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా జరగడానికి, అల్లర్లకు తావులేకుండా ఉండటానికి ఎలాంటి చర్యలు చేపట్టాలో డీఐజీ కొన్ని సూచనలు చేశారు.

అవాంఛనీయ సంఘటనలు జరిగితే కఠిన చర్యలు

తనకల్లు, జూన్ 3, ప్రభాతవార్త:

మండలంలోని ప్రజలకు నిబంధనలు తెలియజేస్తున్న ఎస్సై, ప్రత్యేక బలగాలు

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా మండల వ్యాప్తంగా ఎటువంటి ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించడం చేయకూడదని,ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై ధరణిబాబు మండల ప్రజలకు హెచ్చరించారు. అదే విధంగా బాణాసంఛా కాల్చడం నిషేదమనీ, మద్యం అమ్మడం, నిల్వఉంచడం, మద్యం సేవించి రోడ్లపైకి వచ్చి అల్లర్లు చేయడం చట్టరీత్యా నేరమని, 144 సెక్షన్ అమలులో ఉన్నకారణంగా మండలంలో నలుగురికి మంచి గుంపులు గుంపులుగా ఉండకూడదని మండల ప్రజలు సహకరించాలని ఎస్సై ధరణిబాబు తెలిపారు.

కార్యకర్తలు ఇళ్లలోనే ఉండి సహకరించాలి

సిఐ సుబ్రమణ్యం

యల్లనూరు, జూన్ 3 ప్రభాతవార్త

నేడు మంగళవారం ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మండలంలోని రాజకీయపార్టీల కార్యకర్తలు ఇళ్లలోనే వుండి తమకు సహకరించాలని సిఐ సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ అమలులో వున్నందున కార్యకర్తలు తాడిపత్రికిగానీ, అనంతపురంకు గాని వెళ్లరాదన్నారు. ఒకవేళ వెళ్లినట్లు అయితే అక్కడే పోలీసులు వారిని స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అలాగే మండలంలోని గ్రామాల్లో ఎలాంటి బాణసంచా కాల్చడం గానీ, రెచ్చగొట్టే మాటలు మాట్లాడడం గానీ చేయరాదన్నారు. మండలంలో 70 మంది పోలీసు సిబ్బంది, సెంట్రల్ బిఎస్ఎఫ్ ఫోర్స్‌తో పాటు 10 పోలీసు మొబైల్ వాహనాలు గస్తీ తిరుగుతున్నాయన్నారు. కావునా ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేసి రౌడీషీట్ ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. కావునా రాజకీయ పార్టీల కార్యకర్తలు ఇళ్లలోని వుంటూ తమకు సహకరించాలని ఆయన తెలియచేశారు.

ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రమాదంలో మృతి చెందిన ఆంజనేయులు

యల్లనూరు, జూన్ 3 ప్రభాతవార్త

సోమవారం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో యల్లనూరు గ్రామానికి చెందిన ఆంజనేయులు (43) అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. ఆంజనేయులు ట్రాక్టర్ నడుపుతూ జీవనం సాగించేవాడు. ప్రతిరోజు లాగే ఆంజనేయులు ట్రాక్టర్‌కు వెళ్లాడు. కడప జిల్లా ఆర్ఎస్ కొండాపురం మండలం ఎన్‌కె కాలువ గ్రామ సమీపంలో అదుపుతప్పి బోల్తాపడడంతో ట్రాక్టర్ మధ్యన ఇరుక్కున్న ఆంజనేయులు అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయారు. వెంటనే గమనించిన స్థానికులు ఆయనను తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, పిల్లలు వున్నారు. విషయం తెలుసుకున్న ఆర్ఎస్ కొండాపురం పోలీసులు స్థానిక ఆసుపత్రికి చేరుకుని జరిగిన సంఘటనపై ఆరా తీసి కేసు నమోదు చేసుకున్నారు.

విద్యుత్‌షాక్‌తో గొర్రెలు మృతి

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గొర్రెలు

తనకల్లు, జూన్ 3, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఆదివారం కురిసిన వర్షానికి ఇందిరానగర్‌కి చెందిన మౌలాలీకి చెందిన 8 గొర్రెలు విద్యుత్‌షాక్‌తో మృత చెందాయి. మౌలాలీకి గొర్రెలే జీవనాధారమనీ, అతని కుటుంబాన్ని ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు. పశువైద్యాధికారి ఎడి పోస్టుమార్టమ్ చేసి అనంతరం గొర్రెల విలువ రూ. 1లక్ష వరకు ఉంటుదనీ, పై అధికారులకు నివేధిక అందజేస్తామని ఆయన తెలిపారు.

బిల్వపత్ర అలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిఅర్బన్, జూన్ 3 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం బిల్వపత్ర అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి

అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

ఎలక్షన్ రూల్స్ పాటించకోతే కఠిన చర్యలు

ముదిగుబ్బ, జూన్ 3 ప్రభాతవార్త

సిబ్బందితో కవాతు నిర్వహిస్తున్న సిఐ

నేడు మంగళవారం ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎవరైనా ఎన్నికల అధికారుల నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ యతేంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కౌంటింగ్ రోజున 144 సెక్షన్ అమలులో వున్నందున ఎక్కడా కూడా ఎవరూ గుంపులు గుంపులుగా వుండకూడదంటూ మైకు ద్వారా అనౌన్స్ చేశారు. ఎవరైనా ఎక్కడైనా గుంపులు గుంపులుగా వుంటూ అల్లర్లకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా మద్యం సేవించి ఓవరాక్షన్ చేస్తే రియాక్షన్ అతి కఠినంగా వుంటుందని సిఐ హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాల్లో ఎవరైనా ఏ పార్టీ వారైనా అల్లర్లకు పాల్పడితే ఆయా గ్రామాల్లో స్థానిక పోలీసుల ఫోన్ నెంబర్లు వుంటాయని వెంటనే ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా మండల కేంద్రంలో హోటళ్లు, అంగళ్లు తెరిచి వుంచి అక్కడ గుంపులు గుంపులుగా వున్నట్లు అయితే దుకాణదారులపై చర్యలు తప్పవన్నారు. అక్రమంగా మద్యం విక్రయించినా వారిని గుర్తించి వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. కౌంటింగ్ పూర్తయ్యేవరకు ఎవరూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడరాదని సిఐ హెచ్చరించారు. మండల కేంద్రంలో ఉదయం 6 నుండి కౌంటింగ్ అయ్యే వరకు సిబ్బంది పర్యవేక్షిస్తుంటారని ఎవరైనా అల్లరిమూకలు పోలీసులకు సహకరించకుండా ఏవైనా ఇబ్బందులు కలుగచేసినా అటువంటి వారిని ఉపేక్షించేదిలేదని సిఐ పేర్కొన్నారు.

విషం తాగి వివాహిత మహిళ మృతి

బెలుగుప్ప, జూన్ 3 ప్రభాతవార్త

శిల్ప (ఫైల్‌ఫోటో)

బెలుగుప్ప మండల పరిధిలో గుండ్లపల్లి గ్రామానికి చెందిన శిల్ప (24) విషయం తాగి మృతి చెందిందని ఎస్ఐ శివ తెలిపారు. వివరాల మేరకు భార్య భర్తల తరచూ గొడవలు పడుతూ ఉండేవారని, భార్యపై అనుమానంతో వేదిస్తూ ఉండేవాడని, ఈ రోజు (సోమవారం) ఉదయం 10:30 గంటల సమయంలో విషం తాగి ఇంటిలో స్పృహ తప్పడంతో వెంటనే తెలుసుకున్న భర్త కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ సాయంత్రం మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దరార్యప్తుచేస్తామని తెలిపారు.

బళ్లారి జిల్లాలో దంచికొట్టిన వర్షం....

- పొంగిపొర్లిన వాగులు, వంకలు.... రైతుల హర్షం...

ఒకేరోజు 36 ఎంఎం వర్షం

బళ్లారిలో కురిసిన భారీ వర్షానికి ఒంగిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

బళ్లారి, జూన్03, ప్రభాతవార్త

బళ్లారి నగరంతోపాటు జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజామున 4 గంటల వరకు ఎడతెరిపి లేకుండా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. మండుటెండలతో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలు రాత్రి కురిసిన వర్షానికి కుదుట పడ్డారు. నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించడంతో ఒక్కసారిగా వాతావరణం ఆదివారం నాడు చల్లబడింది. చురుగ్గా నైరుతి పవనాలు కదులుతుండడంతో వర్షాలు కూడా ఓ మోస్తారు దాకా కురవడం రైతుల్లో హర్షం తెచ్చింది. ఒకేరోజు 36 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. బళ్లారి తాలూకాలో 27.2 ఎంఎం, సండూరులో 57.6 ఎంఎం, కంప్లీలో 23.5 ఎంఎం, కురుగోడులో 31 ఎంఎం, సిరుగుప్పలో 25.4 ఎంఎం వర్షపాతం నమోదయ్యింది. ఈదురుగాలులతో పాటు వర్షం రావడంతో అక్కడక్కడ విద్యుత్ స్తంభాలు ఒరిగిపడ్డాయి. పలుచోట్ల రోడ్డు పక్క చెట్లు విరిగిపడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విజయనగర జిల్లా తిమ్మలాపుర వద్ద రోడ్డు కల్వర్టు ఒకటి వర్షపు నీరు ఉధృతంగా ప్రవహించడంతో కొట్టుకుపోయిన ఘటన చోటు చేసుకోగా, సదరు రోడ్డులో రాకపోకలు నిలిచిపోయాయి. బళ్లారి నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. హగరి వేదావతి నదిలో ఉధృతంగా నీటి ప్రవాహం రావడంతో నదీ తీర ప్రాంతాల ప్రజలకు అధికార యంత్రాంగం పశువక్షాదులను, పిల్లలను నది వద్దకు వెళ్లకుండా ఉండేలా స్థానిక రెవెన్యూ అధికారులు ప్రజలకు సూచన చేయాలని జిల్లా యంత్రాంగం తెలిపింది.

పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఉత్తమ స్పందన

- మాజీ మంత్రి రాజశేఖర్ పాటిల్

మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి రాజశేఖర్ పాటిల్

బళ్లారి, జూన్03, ప్రభాతవార్త

గతంలో కన్నా ఈసారి పరిషత్ ఎన్నికల్లో ఓటర్లు తమ కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ పాటిల్‌కు ఓటు వేయడం ద్వారా ఉత్తమరీతిలో స్పందించినట్లు మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజశేఖర్ పాటిల్, నగర జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం ప్రశాంత్‌లు తెలిపారు. స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాల కేంద్రం వద్ద తనను కలిసిన పాత్రికేయులతో మాట్లాడిన ఆయన ఇంతకముందు ఎన్నికైన చంద్రశేఖర్ పాటిల్ పరిషత్ సభలో పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, ఆర్టికల్-371జేను సమర్థవంతంగా అమలుచేసే విషయమై పోరాటం చేయడాన్ని గుర్తించి ఓటర్లు నేడు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుని ఓటు వేయడం కనిపించిందని, మరోసారి ఎమ్మెల్సీగా చంద్రశేఖర్ పాటిల్ గెలుపొందడంలో సందేహంలేదని చెప్పారు. ఈ సందర్భంలో మేయర్ శ్వేతసోము, జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు హుమయూన్‌ఖాన్, అలివేలు సురేష్, గోవిందు, ఆసీఫ్ పాల్గొన్నారు.

నోటీసులు సర్వే చేసిన పోలీసులు

ధర్మవరం రూరల్, జూన్ 3 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న నేపథ్యంలో పట్టణంలో ప్రధాన కూడలిలో టీ స్టాళ్లకు కేఫ్‌లకు బార్లకు పోలీసులు నోటీసులు సర్వ్ చేశారు. పట్టణంలో గుంపులు, గుంపులుగా ఉండటం బెట్టింగులు అవాంఛనీయ సంఘటనలు జరుగుతాయన్న నేపథ్యంలో కౌంటింగ్ దృష్ట్యా గెలుపు ఓటములను దృష్టిలో ఉంచుకుని ఊరేగింపులు అవాంఛనీయ సంఘటనలు గొడవలకు తావివ్వకుండా సజావుగా జరిగేందుకు శాంతిభద్రతల దృష్ట్యా నోటీసులు సర్వ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎన్నికల కౌంటింగ్ పరిశీలకులు

మొదటిపేజీ తరువాయి...

పనులు ఏవి పెండింగ్ లేకుండా పూర్తి చేశామ్

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ అనంతపురం జెఎన్‌టియులోని మూడు బ్లాకుల్లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ నియోజవకవర్గానికి, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలియచేశారు. కౌంటింగ్ కేంద్రాలోలన బ్యారికేడింగ్, టేబుల్స్, కుర్చీలు, ఏజెంట్లకు సీటింగ్, మౌళిక సదుపాయాల కల్పన, పటిష్ట బందోబస్తు చర్యలు, పార్కింగ్ ఏర్పాట్లు, మీడియా సెల్ ఏర్పాటు, తదితర అన్ని అంశాలపై పరిశీలకులకు వివరించారు. కౌంటింగ్ పరిశీలకులు అన్ని కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించి వారి అమూల్యమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో పనులు ఏవీ పెండింగ్ వుంచకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలక్ట్రిసిటీ బ్యాకప్ సిద్ధంగా వుంచుకోవాలని, శానిటేష్ పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. కౌంటింగ్ కోసం అన్ని రకాలుగా సిద్ధంగా వుండాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, వి.శ్రీనివాసులురెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, జి.వెంకటేష్, శిరీష, కరుణకుమారి, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఓ రమేష్‌రెడ్డి, నోడల్, ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కౌటింగ్ ప్రక్రియకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తప్పవు

కంట్రోల్ రూంను పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్‌పి

మొదటిపేజీ తరువాయి... చెందిన ఏజెంట్లు నిబంధనల మేరకు ఉండాలన్నారు. జిల్లాలో హింసాత్మక ఘటనలు జరగకుండా ప్రత్యేకనిఘా ఉంచామని, ముఖ్యంగా 101 గ్రామాలను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందన్నారు. 6వ తేది వరకు ఎన్నికల కోడ్ అమలులోఉంటుందని, గోడవలకు దిగితే ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. ఎలాంటార్యాలీలకు అనుమతి లేదని, జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్, 30 పోలీస్‌యాక్ట్ అమలులో ఉంటాయన్నారు.

కమాండ్ కంట్రోల్ నుండి నిఘా

కౌంటింగ్ సందర్భంగా కమాండ్ కంట్రోల్ నుండి నిరంతరం సిసి కెమెరాల ద్వారా నిఘా పర్యవేక్షణ ఉంటుందని ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి తెలియజేశారు. సోమవారం ఎస్‌పి కార్యాలయంలో కౌంటింగ్ సందర్భంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన ఎస్‌పి మాట్లాడుతూ, ఇక్కడి నుండి మ్యాటిక్ కెమెరాల అబ్జర్వేషన్, సోషల్ మీడియా, టి.వి.ల ద్వారా రెచ్చగొట్టే ప్రకటనలు, కౌటింగ్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అధికారులు నిర్వహిస్తున్న విధులు, తదితర వాటిని లైవ్ లొకేషన్‌లో చూపించే విధంగా నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. విధులునిర్వహించే సిబ్బంది ఎప్పటికప్పుడు సమాచారాన్ని పై అధికారులకు తెలియజేయాలని, ఎస్‌పి ఆదేశించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా ప్రకటనలు చేస్తే, గ్రూపుల్లో షేర్ చేస్తే సహించేది లేదని, అడ్మిన్‌పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్‌పి వెంట ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సైబర్ క్రైం సిఐ హేమంత్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

టెన్షన్.. టెన్షన్..

మొదటిపేజీ తరువాయి... పాటు లోక్ సభ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కూడా జరుగుతుంది. లేపాక్షి గురుకుల పాఠశాలలో ధర్మవరం, పుట్టపర్తి నియోజకవర్గాల ఓట్లలెక్కింపుతోపాటు లోక్ సభ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు చేస్తారు. శ్రీ సత్యసాయి జిల్లాకు సంబంధించి ఆ జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం చేశారు. ఓట్ల లెక్కింపు జరిగే బిట్ కళాశాల, లేపాక్షి గురుకుల పాఠశాల ప్రాంతాల్లో ఎక్కడా జనం గుమిగూడకుండా పోలీసు అధికారులు నిషేదాజ్ఞలు విధించారు. అదేవిధంగా అనంతపురం సమీపంలోని జెఎన్‌టియు కళాశాల సమీప ప్రాంతాల్లో ఎక్కడా జనం గుమిగూడకుండా నిషేదాజ్ఞలు విధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, బాణాసంచాలు లాంటివిపేల్చకుండా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. గతంలో ఎప్పుడు లేని విధంగా మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా వారికి తక్కువ పాసులు ఇచ్చి పాత్రికేయులను ఎలక్షన్ కమిషన్ నిరుత్సాహ పరిచింది. మీడియా వారికి జిల్లాకు ఒకటి, ఎలక్ట్రానిక్ మీడియ వారికి రెండు పాసులు మాత్రమే ఇచ్చారు. ఆ విధంగా పాసులు ఇచ్చిన వారిని కూడా ద్విచక్ర వాహనాలకు కూడా పాసులు ఇవ్వాలని చర్యలు తీసుకుంటున్నారు. దీనిని బట్టి ఎన్నికల సంఘం కఠిన చర్యలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఎన్నికల నిబంధనల వల్ల ఓటర్లు, అభిమానులు, నాయకులు టివిలను అతుక్కుని మంగళవారం ఉదయం నుంచి చూసే అవకాశం ఉంది. మంగళవారం మద్యాహ్నం కళ్లా.. గెలుపు ఓటములపై, రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉన్నది స్పష్ట వచ్చే అవకాశం ఉంది. ఎన్నికలు పోటాపోటీగా జరిగిన నియోజకవర్గాలు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యే వరకు ఆ నియోజకవర్గాల్లో ఎవరు గెలుస్తారన్నది స్పష్టంగా చెప్పలేమన్న అభిప్రాయం కూడా ఉంది. పూర్తి స్థాయిలో అధికారికంగా ఫలితం వెలువడేందుకు సాయంత్రం అయ్యే అకాశం ఉంది. గెలుపు ఓటములు సహజం కాబట్టి ఎన్నికల ఫలితాలు ఎటువైపు వచ్చినా నియోజకవర్గాల్లో ఎవరు గెలిచినా నాయకులు, కార్యకర్తలు ఓర్పుగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ప్రజా తీర్పును గౌరవించాలి. ఎన్నికల పోలింగ్ వరకు ఎవరికి వారు ఎన్నికల మేనిఫెస్టోలు ప్రకటించారు. నయానా భయాన పద్దతుల ద్వారా ఓటర్లను తమ వైపు తిప్పుకోవడానికి సర్వశక్తులు వడ్డారు. ఓటర్లు ఎవరివైపు మొగ్గారన్నది అంతుపట్టడం లేదు. ఎన్నికల ఫలితం ఈవియంలలో దాగి ఉంది. మంగళవారం ఓట్ల లెక్కింపులో ఎవరు విజేతలైనా ఓటమి చెందిన వారు ఆ పార్టీ కార్యకర్తలు ధైర్యం వీడకుండా గెలుపును స్వాగతిస్తారని ఆశిద్దాం.

ఎస్టీల అభివృద్ధి సంస్థ నిధుల అక్రమ మళ్లింపు

- నైతిక బాధ్యత వహించి మంత్రి నాగేంద్ర రాజీనామా చేయాలి
- మాజీ మంత్రి బి.శ్రీరాములు

పత్రికాగోష్ఠిలో మాట్లాడుతున్న మాజీ మంత్రి బి.శ్రీరాములు, గాలి సోమశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సతీష్‌లు ఉన్నారు.

బళ్లారి, జూన్03, ప్రభాతవార్త

రాష్ట్ర మహర్షి వాల్మీకి అభివృద్ధి సంస్థలో రూ.87 కోట్ల నిధుల మళ్లింపు కేసుకు సంబంధించి రాష్ట్ర ఎస్టీవర్గాల సంక్షేమశాఖ మంత్రిగా ఉన్న బి.నాగేంద్ర నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బి.శ్రీరాములు డిమాండ్ చేశారు. నగరంలో తన నివాసంలో ఆదివారంనాడు నిర్వహించిన పత్రికాగోష్ఠిలో మాట్లాడిన ఆయన బీజేపీ ప్రభుత్వపు హయాంలో బసవరాజుబొమ్మై ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్టీ(వాల్మీకి) వర్గాల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వశాఖ ప్రారంభమయ్యింది. సదరు శాఖ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంస్థ నిధుల్ని కొల్లగొట్టేందుకు చూస్తున్నదని, ఇంతకన్నా అన్యాయం ఇంకేమున్నదని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో మహర్షి వాల్మీకి అభివృద్ధి సంస్థకు నిధులు కేటాయించి ఎస్టీ సముదాయానికి చెందిన విద్యార్థులు, మహిళలు, రైతులకు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు వివిధ యోజనల కింద ఈ నిధులు విడుదల చేసి ఆర్థికసాయం అందజేయడం పరంపరంగా వస్తున్నదన్నారు. అయితే ఎస్టీ వర్గాల ప్రజలకు కేటాయించిన నిధులను ఇలా దొడ్డి మార్గంలో ప్రయివేట్ కంపెనీలకు, వ్యక్తుల పర్సనల్ అకౌంట్లకు నిధులు మళ్లించడం పెద్ద నేరమని చెప్పారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తుకు అప్పగించాల్సింది పోయి ఎస్ఐటీకి అప్పగించడం సరికాదని, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ విషయంలో ఎందుకో మెతక వైఖరి అవలంభిస్తున్నట్లు తెలుస్తున్నదని, తక్షణమే ఆయన తన నిర్ణయం మార్చుకోని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు ఉగ్ర పోరాటం చేపడతారని హెచ్చరించారు. ఎస్టీవర్గాల నిధులు దుర్వినియోగం చేయడం పెద్ద తప్పు, ఈ అక్రమ వ్యవహారాల ఒత్తిడికి విసుగుచెంది సదరు శాఖలో క్రమశిక్షణ గల అధికారి పేరు ఉన్న చంద్రశేఖరన్ ఆత్మహత్య చేసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వపు అక్రమాలకు నిలువుటద్దంగా ఉన్నదన్నారు. సీఎం సిద్ధరామయ్య వెంటనే మంత్రి నాగేంద్ర నుంచి రాజీనామా పొందాలని, కేసు సమగ్ర దర్యాప్తును సీబీఐకే అప్పగించాలని డిమాండ్ చేశారు. దేశంలోనే మొదటిసారిగా బడ్జెట్‌లో కేటాయించిన ఆయా సంస్థల నిధులను కాంగ్రెస్ లూటీ చేసేందుకు చూస్తున్నదని, ఆత్మహత్య చేసుకున్న అధికారి చంద్రశేఖరన్ డెత్ నోట్‌తో కాంగ్రెస్ ప్రభుత్వపు అవినీతి బండారం మొత్తం వెలుగులోకి వచ్చిందని, దీనిని తాము ప్రజల ముందుకు తెలియజెప్పేందుకు ఆయా జిల్లాల్లో భారీ స్థాయిలో ప్రతిఘటనలు, ర్యాలీలు చేపడతామని చెప్పారు. ఇంతకముందు తాను ఎస్టీవర్గాల సంక్షేమశాఖ మంత్రిగానే ఉన్నట్లు తెలిపిన ఆయన, తన హయాంలో ఎస్టీ అభివృద్ధి సంస్థ నిధులను ఆయా యోజనల కింద లబ్ధిదారులకు న్యాయయుతంగా పంపిణీ చేసినట్లు ఎక్కడా నిధుల గోల్‌మాల్ లేకుండా చక్కగా తాను శాఖను నిర్వహించినట్లు చెప్పారు. ఇప్పటికే దీనిపై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీబీఐకి ఫిర్యాదు చేశారని తెలిపిన ఆయన, రూ.3 కోట్లకు పైగా నిధుల వంచన జరిగితే తప్పనిసరిగా సీబీఐకి బ్యాంకు అధికారులు ఫిర్యాదు చేయాలన్న నియమం ఉంది. అదేవిధంగా యూనియన్ బ్యాంకు వారు సీబీఐకి ఫిర్యాదు చేశారని, ప్రభుత్వం కూడా ఈ కేసును సీబీఐకి అప్పగించాలని, అప్పుడే ఆత్మహత్యకు పాల్పడిన అధికారి చంద్రశేఖరన్ ఆత్మకు శాంతి కలుగుతుందని చెప్పారు. మంత్రి రాజీనామా చేయని పక్షంలో ఈనెల 6వ త

04ATP03_04ATP03.qxd 03-06-2024 PM 10:36 Page 1

ఉద్రిక్తతకు తావులేకుండా ఉక్కుపాదం మోపుతాం

తాడిపత్రి, జూన్3, ప్రభాతవార్తః తాడిపత్రి నియోజకవర్గ ఓట్ల లెక్కింపు సందర్భంగా తాడిపత్రి పరిధిలో ఎలాంటి ఉద్రిక్తతకు తావులేకుండా ఉక్కుపాదం మోపుతామని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని డీఎస్పీ జనార్ధన్ నాయుడు పేర్కొన్నారు. స్థానిక పట్టణ పోలీసు స్టేషన్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గ వ్యాప్త ప్రజలకు పలు సూచనలు, సలహాలు అందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 114 సెక్షన్ అమలు చేస్తున్నందున ఎక్కడే గాని ప్రజలు గుమిగూడకూడదని, 30 పోలీ సు యాక్టు అమలులో ఉన్నందున ఎక్కడే గాని సభలు, సమావేశాలు, ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని ఆయన అన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయట తరచూ సంచరించకూడదని, అనవ సరంగా అనంతపురానికి కూడా వెళ్లకూడదని, ఎన్నికల ఫలితాలను విశ్లేషించుకుంటూ జనం ఎక్కడా గుంపులుగా చేరకూడదని ఆయన సూచించారు. తాడిపత్రిలో ఇటీవల జరిగిన అల్లర్లను దృష్టిలో పెట్టుకొని కొన్ని కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన చెప్పారు. ఎన్నికల ఫలితాలను దృష్టిలో పెట్టుకొని బాణాసంచా కాల్చడం, ఇతరులను రెచ్చగొట్టేలా సామాజిక మాధ్యమాల్లో సందేశాలు పంపడం నిషేధమని, రెచ్చగొట్టే సందేశాలకు వాట్సాప్ గ్రూపు అడ్మిన్‌లే బాధ్యత వహించాలని, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల గొడవల్లో తలదూర్చి ఇబ్బందులకు గురి కావద్దని, అలా ప్రవర్తిస్తే రౌడీషీట్లు కూడా తెరవడం, కఠిన సెక్షన్‌లను అమలుచేయడం జరుగుతుందని, ఓట్ల లెక్కింపును దృష్టిలో పెట్టుకొని 2,145 మందిని బైండోవర్ చేశామని ఆయన వివరించారు. సమస్యల్లో తలదూర్చే రౌడీషీటర్లను, సమస్యాత్మక వ్యక్తులను గ్రామ బహిష్కరణ చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ ముగిసేలా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో సీఐ లక్ష్మికాంత్‌రెడ్డి, ఎస్సై మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ జనార్ధన్ నాయుడు

ఏపిలో వైసిపిదే విజయం

- వైసిపికి 123 సీట్లు ఖాయం - ఫలితాలపై పరిపూర్ణానందస్వామి సంచలన వ్యాఖ్యలు

హిందూపురం, జూన్ 3 ప్రభాతవార్త

ఎన్నికల ఫలితాలపై పరిపూర్ణానందస్వామీజీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపిదే విజయమని హిందూపురం స్వతంత్ర అభ్యర్థి స్వామి పరిపూర్ణానంద అన్నారు. అదేవిధంగా దేశంలో ఎన్‌డిఎ కూటమి మరోసారి అధికారం చేపడుతుందని అభిప్రాయపడ్డారు. మూడోసారి మోడి ప్రధాని అవుతారని నొక్కి చెప్పారు. ఏపి ఫలితాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపిలో వైసిపి 123 స్థానాల్లో విజయం సాధిస్తుందని రెండోసారి జగన్ సిఎం అవుతారన్నారు. ముఖ్యమైన వ్యక్తి ద్వారా అందిన సమాచారం మేరకే చెబుతున్నానని హిందూపురంలో ఊహించని పరిణామం చూడబోతు న్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల మహిళలు అధిక శాతం వైసిపికే ఓట్లు వేశారని చెప్పారు. కాగా తాజాగా వచ్చిన ఎగ్జిట్‌పోల్స్‌ను పలువురు నాయకులు కొట్టి పారేశారు. కొన్ని సర్వేలు వైసిపికి జై కొట్టగా మరికొన్ని సర్వేలు కూటమి అధికారంలోకి వస్తుందని అంచనా వేశారు. రాష్ట్రంలో ఆయా పార్టీల నాయ కులు మాత్రం తమ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని గంటల్లో ఏపి భవితవ్యం తేలనుండగా పరి పూర్ణానం దస్వామి సంచనల వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. మాట్లాడుతున్న డీఎస్పీ జనార్ధన్ నాయుడు

మాట్లాడుతున్న పరిపూర్ణానందస్వామి

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడడమే మా లక్ష్యం

- ధర్మవరం డిఎస్పీ శ్రీనివాసులు

ధర్మవరం, జూన్ 3 ప్రభాతవార్త

ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలో ఎన్కిల కౌంటింగ్ దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడడమే మా లక్ష్యమని ధర్మవరం డిఎస్పీ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్‌లో 144 సెక్షన్, 30 పోలీస్‌యాక్టు అమలులో ఉన్నందునే నలుగురు కంటే ఎక్కువ మంది గుమిగూడి ఉండరాదని అలా గుమిగూడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని చోట్ల తగిన బందోబస్తు ఏ ర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా హింసాత్మక ఘటనకు పాల్పడినా, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించినా, అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బాణాసంచా నిల్వ ఉంచడం, క్రయవిక్రయాలు చేయడం, బాణాసంచాకాల్చడం పూర్తిగా నిషేదమన్నారు. ప్రజలందరూ సమయస్ఫూర్తితో ఉంటూ ఎన్నికల కౌంటింగ్ కూడా సజావుగా పూర్తి అయ్యేలా ప్రజలు సహకరించాలని తెలిపారు. సోషల్ మీడియా పో స్టులపై పోలీస్‌శాఖ నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు. ఇప్పటికే సమాజ అశాంతికి కారణమైన వారిని గుర్తించి 14 మ ందిపై జాబితాను కలెక్టర్‌కు పంపించి జిల్లా బహిష్కరణకు అనుమతికూడా పొందడం జరిగిందన్నారు. కౌంటింగ్ వేల సత్ప్రవర్తనతో జీవించాలని, ప్రశాంతంగా మెలగాలని సూచిస్తూ రౌడీ సీటర్లకు, ట్రబుల్ మాంగర్స్, హిస్టరీ షీటర్లకు కౌంటింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా సబ్ డివిజన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు కానీ కాలనీలలో అల్లర్లు ఘర్షణలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ప్రాథమిక దశలోనే తుంచి వేయడానికి డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.

ధర్మవరం డిఎస్పీ శ్రీనివాసులు

జిల్లా కేంద్రంలో పోలీసుల అప్రమత్తం.. వాహనాల తనిఖీలు ముమ్మరం

- జిల్లా ఎస్పీ ఆదేశాలతో నగరంలోకి వచ్చే అన్ని మార్గాలలో క్షుణ్ణంగా తనిఖీలు

- ఆర్టిసి బస్టాండు,రైల్వే స్టేషన్, ప్రధాన కూడళ్లు, రహదారులలో కొనసాగుతున్న తనిఖీలు

అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి

కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యేందుకు మరికొన్ని గంటలు మాత్రమే వ్యవధి ఉండడంతో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. అనుమానితులు, అనవసరమైన వ్యక్తులు కౌంటింగ్ జరిగే జిల్లా కేంద్రంలోకి తరలివచ్చి ఏవైనా అవాంఛనీయ ఘటనలకు పాల్పడే అవకాశం ఉండకూడదనే ముందస్తు జాగ్రత్తలలో భాగంగా జిల్లా ఎస్పీ గౌతమిశాలి, ఆదేశాల మేరకు పోలీసులు వాహనాలు తనిఖీ ముమ్మరం చేశారు. అనంతపురం లోపలికి వచ్చే మార్గాలు అన్నింటిలోనూ ఆయా పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. సాధారణ ప్రజలకు ఎలాంటి ఆటంకం, అసౌకర్యం కలిగించకుండా తనిఖీలు క ఒనసాగుతున్నాయి. అనుమానితులు, నేరచరిత కలిగిన వారు, ఇదివరకే గొడవలు, అల్లర్లు, హింసాత్మక ఘటనల్లో పాల్గొన్న వ్యక్తులు ఎవరిని జిల్లా కేంద్రంలోనికి రాకుండా చెకింగ్ చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోకి వచ్చే రహదారులపై కాకుండా ఆర్టిసి బస్టాండ్, రైల్వేస్టేషన్, ప్రధాన కూడళ్లు రహదారులపై కూడా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అక్రమంగా మారణాయుధాలు, పేలుడు పదార్థాలు, మద్యం, ఇలా ఏవి తరలించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఉమర్ అలీషా సాహిత్యానికి విస్తృత ప్రచారం

అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో

కవి స్వాతంత్ర్య సమర యో ధుడు, దార్శనికుడు డాక్టర్ ఉమ ర్ అలీషా సాహిత్యానికి విస్తృత ప్రచారం కల్పిస్తామని డాక్టర్ ఉమర్ అలీషా, సాహితీ సమితి గౌరవ న లహోదారులు సీనియర్ రచయిత డాక్టర్ పతికి రమేష్ నారాయణ అన్నారు. భీమవరం ఉమరాలిషా సాహితీ సమితి వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో విజేతగా నిలిచిన కవి, ఉపాధ్యాయుడు కరణం హరికిశోర్ అభి నందన సభ స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం జరిగింది. రియాజుద్దీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ రమేష్‌నారాయణ తోపాటు సాహిత్య భారతి వ్యవస్థాపక అధ్యక్షులు గుంటి మురళీకృష్ణ దిభాషా కవి డాక్టర్ జూటూరు షరీఫ్, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్, డాక్టర్ నగరూరు రసూల్, అనంతపురం పత్రిక సం పాదకుడు తోట నాగరాజు, శ్రీకాంత్ తది తరులు ఆత్మీయ అతిథులుగా మాట్లాడారు. హరి కిషోర్ ఆంగ్ల ఉపాధ్యా యుడు అయినప్పటికీ తెలుగు సాహి త్యం పట్ల ఎంతో మక్కువతో కవితలు పాటలతో సమాజ చైతన్యం తెస్తున్నారని కొనియాడారు. భవిష్య త్తులో మరిన్ని పురస్కారాలు అందుకో వాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనకు సద్గురువులు డాక్టర్ ఉమర్ అలీషా పీఠాధిపతులు నుంచి విచ్చేసిన జ్ఞాపికను, ప్రశంసాపత్రాన్ని అందించి ఘనంగా సత్కరించారు.

సన్మానిస్తున్న దృశ్యం

10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన చరణ్

శింగనమల, జూన్ 3 ప్రభాతవార్త ప్రభాతవార్త

ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన బాలకృష్ణ, విజ యల కుమారుడు సంజయ్ ఉత్తమ ప్రతిభ కనబర్చి అత్యధిక మార్కులు సాధించారు. వాల్మీకి కళ్యాణ మండపంలో 2023- 24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వాల్మీకి ఉద్యోగులకు వాల్మీకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్మీకి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ చేతులు మీదుగా సంజయ్ అవార్డును అందు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేడు విద్యార్థులకు చదువు ఒక్కటే మార్గమని చదువుతో ఏమైనా సాధించ వచ్చని, కాబట్టి ప్రతి వాల్మీకి బిడ్డ బాగా చదివి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, సమాజంలో వాల్మీకులను ఉన్నత స్థానంలో ఉంచాలని విద్యార్థులకు దిశ నిర్దేశం చేస్తూ ప్రతిభా పురస్కారాలు అందుకున్న ప్రతి విద్యార్థికి శుభాకా ంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కుల పెద్దలు, వాల్మీకి ఉద్యోగ సంఘం నాయకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అవార్డు అందు కుంటున్న చరణ్

బండారు శ్రావణి గెలుపుకొరకు పూజలు

శింగనమల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ గెలవాలని సోమవారం కసాపురం ఆంజనేయస్వామి, నియోజకవర్గ అబ్జర్వర్ గుర్రప్పనాయుడు, అనంతపురం టిడిపి అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, శింగనమల నియోజకవర్గ అభ్యర్థిగా బండారు శ్రావణిశ్రీ అత్యధిక మెజార్టీతో గెలవాలని కసాపురం ఆంజనేయస్వామిని దర్శించుకోవడం జరిగిందన్నారు.

అర్బన్ అభ్యర్థి దగ్గుపాటికి ఆలయ కమిటీ వారి సన్మానం

- అంతా శుభం కలగాలని ఆకాంక్ష

దగ్గుపాటి ప్రసాద్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సిబ్బంది

అనంతపురం అర్బన్, జూన్ 3 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని యు వజన కాలనీకి చెందిన శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ వారు అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటికు ఘన స్వాగతం పలికా రు. ఆలయ ధర్మకర్త రాయల్ వె ంకటేష్, ఆలయ కోశాధికారి రామి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మా రుతీ ప్రసాద్, రాకెట్ల సుధాకర్, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మినర సింహాతోపాటు పలువురు అనంతపురం అర్బన్ కార్యాలయానికి తరలివ చ్చారు. ఆయనకు శాలువ కప్పి, స్వామి వారి ఫోటో అందజేసి సన్మానం చేశారు. మంగళవారం ఎన్ని కల ఫలి తాలు రానున్న నేపథ్యంలో ఆయనకు అంతా శుభం కలగాలని ఆకాంక్షిం చారు. తనకు సన్మానం చేసిన ఆలయ కమిటీ వారికి దగ్గుపాటి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఓటరు కూర్పు..! నేడే తీర్పు..!

ఃనేటితో ఉత్కంఠకు తెర - బహిర్గతం కానున్న ప్రజాతీర్పు

తాడిపత్రి కౌంటింగ్ కేంద్రంలోని ఏర్పాట్లు

పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపుకు ఏర్పాట్లు

తాడిపత్రి లెక్కింపు కేంద్రం ప్రవేశ మార్గం

తాడిపత్రి, జూన్3, ప్రభాతవార్తః

ఃమొత్తం ఓటర్లు- 2,48, 880 ఃపోలైన ఓట్లు-2,06, 701
ఃపురుషులు-1,02,898 ఃమహిళలు-1,03,790
ఃపోలింగ్ బూత్‌లు-272 ఃరౌండ్లు-20, ఃటేబుళ్లు-14
ఃఅభ్యర్థులుః 18 మంది ః కౌంటింగ్ ఏజెంట్లు- 193 మంది

ఃసార్వత్రిక ఎన్నికల సమరంలో నెలలు తరిగిపోయాయి. వారాలు కరిగిపోయాయి. గంటలు వెళ్లిపోయాయి. ఇక క్షణాలు మాత్రమే మిగిలి పోయాయి. మరి కొద్ది నిమిషాల్లో ఓట్ల లెక్కింపు మొదలు కానుండటంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇన్నాళ్లు గెలుపు ధీమా వ్యక్తపరచిన అభ్యర్థుల, నాయకుల, అనుచరుల గుండెలు ఇప్పుడు లబ్‌డబ్..లబ్ డబ్ అంటూ వేగంగా కొట్టుకుంటున్నాయి.

ఇప్పటికే వివిధ సర్వే సంస్థలు ప్రకటించిన ఎగ్జిట్ పల్స్ ఫలితాలు సరైన స్పష్టత ఇవ్వలేక పోవడంతో కొన్ని క్షణాలు గడిస్తే చాలు ఎవరు రాజో..ఎవరు బంటో ఇట్టే తేలిపోనుందని జనం ఎదురు చూస్తున్నారు. ఫలితాలపై ఉత్కంఠ నెలకొన్న నేపథ్యంలో కౌంటింగ్ సందర్భంగా ఎక్కడ చూసినా జనం గుమిగూడే అవకాశం ఉంటుందని భావించిన పోలీసులు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నారు.

ఃబహిర్గతం కానున్న ప్రజాతీర్పు..! ప్రజలంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సమయం రానే వచ్చింది. మరి కొద్ది గంటల్లో ఈవీఎంలలో భద్రపరచిన ప్రజాతీర్పును అధికారులు బహిర్గతం చేయనున్నారు. ఒక్కో రౌండ్ ఫలితం వచ్చేందుకు సుమారు 30 నిమిషాలు సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల అనంతరం జరిగిన అల్లర్లతో, ఇద్దరు ఎస్పీలు, ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు సస్పెండవటంతో తాడిపత్రి నియోజకవర్గం అనంతపురం జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక్కడ ఇద్దరు ప్రత్యర్థులు రెండోసారి తలపడటం, ఒకరు పరువు కోసం, మరొకరు పట్టుకోసం పోరాడుతుండటంతో నియె గాజకవర్గ వ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. జగన్ ఛరిష్మాతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, తన మాట తీరు, సామాజికవర్గాల సాయం, తాను వ్యక్తిగతంగా వివిధ వర్గాలకు అందించిన సహకారం తనను గెలిపిస్తాయని వైకాపా అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి దృఢంగా నమ్ముతున్నారు.

ప్రభుత్వ వ్యతిరేకత, అభివృద్ధి లేదని గుర్రుగా ఉన్న పట్టణ ఓటర్లు,నిరుద్యోగ యువత, తమ కుటుంబానికి నియోజకవర్గంలో ఉన్న గుర్తింపు, తెదేపాకున్న సాంప్రదాయ ఓటుబ్యాంకు తనను విజేతగా నిలుపుతాయని తెదేపా అభ్యర్థి అస్మిత్‌రెడ్డి భావిస్తున్నారు. పోటీ బలంగా ఉంటే 3 వేల నుంచి 5 వేల మెజారిటీతోనూ, జగన్ హవా బలంగా ఉంటే 10 వేలు మెజారిటీ దాటుతుందని వైకాపా నాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు. కూటమి కూర్పు బలంగా ఉందని తాము 5 వేల నుంచి 10 వేల మెజారిటీతో గెలుస్తామని తెదేపా నాయకులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఃఎగ్జిట్ పల్స్ ఎగ్జాక్ట్ పల్స్‌ను తేల్చలేదు.. అధికారంలోకి రావడం పక్కా అని, గత ఎన్నికల్లో కంటే మెరుగైన ఫలితాలు సాధించనున్నామని ఐ-ప్యాక్ బృందంతో వైకాపా అధినేత వైయస్ జగన్ పేర్కొనడం, దేవుని ఆశీస్సులతోనూ, ప్రజల ఆదరణతోనూ మన ప్రభుత్వం ఏర్పడనుందని ఆయన ట్వీట్ చేయడం, ఎంతమంది కలిసొచ్చినా ఈ సారి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అధికారమని వేణుస్వామి లాంటి జ్యోతిష్యులు ఘంటా పథంగా చెప్పడం, ఆరా మస్తాన్ లాంటి విశ్వసనీయత గల విశ్లేషకులు వైసీపీకి 104 సీట్ల కంటే ఎక్కువే వస్తాయని చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకొని వైకాపా శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయి. కూటమి బలగాన్ని, కేకే లాంటి సంస్థల సర్వేలను, చంద్రబాబు ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాలను ప్రజలు నమ్ముతున్నారనే భావనతో తెదేపా శ్రేణులు తాడిపత్రి ప్రాంతంలో ఒక లక్షకు లక్ష ఇరవై వేలు, లక్షకు ఒకటిన్నర లక్ష, లక్షకు రెండు లక్షలు వంతున జోరుగా పందాలు కాస్తున్నారు. మరికొద్ది నిమిషాల్లో గాలెవరిదో..గోలెవరిదో తేలిపోనుంది.

బీసీ సంక్షేమశాఖలో నరసయ్య సేవలు మరవులేనివి

పదవీ విరమణ సన్మాన సభలో వక్తలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 3 ప్రభాతవార్త

బీసీ సంక్షేమ శాఖలో యం.నరసయ్య సేవలు మరవులేనివి అని వక్తలు పేర్కొన్నారు. బీసీ హాస్టల్ వార్డెన్ల సంఘం, బందు మిత్రులు, శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని రామ్ నరేష్ పంక్షన్ హాల్లో కడప జిల్లా బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎం.నరసయ్య పదవీ విరమణ, ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ శాఖ జేడీ మదుసూధన్‌రావు, బీసీ సంక్షేమ శాఖ డీడీ ఖుష్బూ కొఠారి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ...ఎం.నరసయ్య దాదాపు 39 సంవత్సరాలు బీసీ సంక్షేమ శాఖలో వివిధ హోదాల్లో సేవలు అందించారన్నారు. విధి నిర్వహణలో ఆయన ప్రతిభను ఉన్నతాధికారులు గుర్తించి నాలుగు ఉత్తమ అవార్డులు అందజేయడం సంతోషకరమైన విషయమన్నారు. ఆయన పదవీ విరమణ తర్వాత తన శేష జీవితాన్ని తన కుటుంబ సభ్యులతో సుఖఃసంతోషంగా గడపాలని ఆక్షాక్షింస్తూ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. కడప జిల్లా బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎం.నరసయ్య మాట్లాడుతూ...నేను 1985లో డీఎస్సీ పరీక్ష వ్రాసి బీసీ సంక్షేమ శాఖలో వార్డెన్ ఉద్యోగానికి ఎంపికై మొట్ట మొదట అనంతపురం జిల్లాలో గుమ్మగట్ట బీసీ బాయ్స్ హాస్టల్ వార్డెన్‌గా ఉద్యోగంలో చేరానన్నారు. ఆ తర్వాత కోడిగెనహళ్ళి బీసీ హాస్టల్లో, ఆ తర్వాత చిలమత్తూరు బీసీ హాస్టల్లో పనిచేశానని, ఆ తర్వాత యం.బండమీదపల్లి బీసీ హాస్టల్‌లో, ఆ తర్వాత అనంతపురం డీఎన్‌టి హాస్టల్ వార్డెన్‌గా, ఆ తర్వాత కళ్యాణదుర్గం బీసీ హాస్టల్ వార్డెన్‌గా, ఆ తర్వాత ఆత్మకూరు బీసీ హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్న సమయంలోనే కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ ఏబీసీడబ్ల్యూవోగా బాధ్యతలు నిర్వర్తించానన్నారు. 2015 నుండి 2022 వరకు కళ్యాణదుర్గం రెగ్యులర్ ఏబీసీడబ్ల్యూవోగా పనిచేశానన్నారు. అలాగే 2019 నుండి 2022 వరకు ఇన్‌ఛార్జ్ డీబీసీడబ్ల్యూవోగా పనిచేశానని, 2022లో కొంత కాలం ఇన్‌చార్జ్ డీడీగా పనిచేశానన్నారు. 2022 మే నుండి 2024 మార్చి వరకు కర్నూలు జిల్లా డోన్ ఏబీసీడబ్ల్యూవోగా పనిచేశానని, అక్కడ పనిచేస్తున్న సమయంలోనే బీసీ వేల్ఫేర్ జిల్లా అధికారి (డీబీసీడబ్ల్యూవో)గా పదోన్నతి పొంది కడప జిల్లాకు బదిలీ అయ్యానన్నారు. అక్కడ జిల్లా అధికారిగా పనిచేస్తూ 2024 మే 31న పదవీ విరమణ పొందానన్నారు. తన 39 సంవత్సరాల సర్వీసులో అంకితభావంతో విధులు నిర్వర్తించడంతో వార్డెన్ హోదాలో రెండు, ఏబీసీడబ్ల్యూవో హోదాలో రెండు మొత్తం నాలుగు సార్లు ఉత్తమ అధికారిగా అవార్డులు అందుకున్నాన్నారు. కళ్యాణదుర్గం ఏబీసీడబ్ల్యూవోగా పనిచేస్తున్న సమయంలో పదో తరగతి ఫలితాలు పెంపు కోసం హాస్టల్ నిద్ర చేస్తూ వార్డెన్లలను అలెర్ట్ చేయడంతో ఐదు సంవత్సరాలు పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. ఇది తనకు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావడంతో పాటు ఉన్నతాధికారుల ప్రశంసలు, మన్నలలు పొందానన్నారు. అంతే కాకుండా బీసీ హాస్టల్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిగా చాలా ఏళ్లు పనిచేసి పలు కొత్త పోస్టులను మంజూరు చేయించడంలో తనవంతు పాత్ర పోషించానని, అలాగే వార్డెన్ల సమస్యలు పరిష్కారం కోసం కూడా కృషి చేశానన్నారు. అంతే కాకుండా ఏబీసీడబ్ల్యూవోగా పదోన్నతి పొందిన తర్వాత ఏబీసీడబ్ల్యూవో అసోషియేషన్‌ను రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేయడంలో విశేషమైన కృషి చేసి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేస్తూ ఏబీసీడబ్ల్యూవోల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేశానన్నారు. తన ఉద్యోగ సర్వీసులో తనకు సహకరించిన అధికారులు, వార్డెన్లు, సిబ్బంది, కుటుంబ సభ్యులకు, బందు మిత్రులకు, పాత్రికేయులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎం.నరసయ్యను జిల్లా అధికారులు, ఏబీసీడబ్ల్యూవోలు, వార్డెన్లు, సిబ్బంది, బందు మిత్రులు, స్నేహితులు, పాత్రికేయులు వందలాది మంది హాజరై ఘనంగా సన్మానించారు.

నరసయ్యను సన్మానిస్తున్న అధికారులు, వార్డెన్లు, బందువులు, స్నేహితులు

.గెలుపు మనదే.. ఎవరూ సంయమనం కోల్పో వద్దు

- ఎక్కడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దు - కవ్వింపు చర్యలకు పాల్పడే వారుంటారు.. జాగ్రత్త

- పార్టీ శ్రేణులకు, కౌంటింగ్ ఏజెంట్లకు దగ్గుపాటి ప్రసాద్ సూచన

అనంతపురం అర్బన్, జూన్ 3 ప్రభాతవార్త

జూన్ 4న జరగనున్న కౌంటింగ్‌లో కచ్చితంగా మనం విజయం సాధించ బోతున్నామని, ఎవరూ ఎలాంటి అనుమానాలు, అపోహలు పెట్టుకో వద్దని అనంత పురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కౌంటింగ్ నేపథ్యంలో పార్టీ కార్యకర్తఉల, నాయకుల్ని కౌంటింగ్ ఏజెంట్లను ఉద్దేశించి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

మనం గెలుస్తున్నామని, కచ్చితంగా టిడిపి అధికారంలోకి రాబోతోందని, సర్వేలన్నీ కూడా అదే చెబుతున్నాయ న్నారు. ఇలాంటి సమయంలో మనం కౌంటింగ్ సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. పార్టీ శ్రేణులెవరూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని, ఎవరైనా కవ్వింపు చర్యలకు పాల్పడినా సంయమనం కోల్పోవద్దన్నారు. ఎన్నికల కమిషన్, అలాగే పోలీసుల నిబ ంధ నల ప్రకారం మనం నడుచుకుం దామ న్నారు. మనకు ఏవైనా ఇబ్బందులు కలిగితే పోలీసులు, ఎన్నికల దృష్టికి తీసుకెళ్దామన్నారు. గెలుపు తర్వాత ఎవరూ రోడ్లపైకి రావడం, ప్రత్య ర్థులనుద్దేశించి వ్యాఖ్యలు చేయవద్దని దగ్గు పాటి ప్రసాద్ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

ఆర్డిటి సెట్ ప్రవేశ పరీక్షలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

అనంతపురం న్యూటౌన్, జూన్ 3 ప్రభాతవార్త

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకులాల్లో/ అంబేద్కర్ గురుకులాల్లో 10వ తరగతి చదివిన 26 మంది విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరం ఆర్‌డిటి సిఇటి ప్రవేశ పరీక్షలో త్రపిభ కనబర్చి 26 మంది ఎంపికయ్యారు అని ఆంధ్రప్రదేశ్ సాంఘీక స